

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 20 అక్టోబర్ 2024 పేజీలు : 04


# రైతాంగాన్ని ఆదుకోండి...

**ప్రోటోకాల్ పాటించండి... ఫించన్ల తొలగింపు సరికాదు.. గళం విప్పన ప్రజా ప్రతినిధులు...**







**అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని జిల్లా ప్రజా ప్రతినిధులు ముక్తకంఠంతో కోరారు. అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో జిడ్పిఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించిచిన జెడ్పి సాధారణ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం వైద్య విద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, మడకశిర ఎమ్మెల్యే యంయస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంపై జరిగిన చర్చలో పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో వర్షాభావ పరిస్థితులతో వేరుశెనగ, పత్తి, మిరప వంటి పంటలు త్రివంగా నష్టపోయాయని పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అదే విధంగా జిల్లాలో ప్రభుత్వ కార్యాక్రమాలలో ప్రోటోకాల్ పాటించి ప్రజా ప్రతినిధులను గౌరవించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఫించన్లలో అనర్హత పేరిట నోటీసులు ఇస్తున్నారని, ప్రభుత్వం మారగానే గతంలో ఉన్న ఆర్వులు ఇప్పుడు అనర్హత ఎలా అవుతారని ఫించన్లు తొలగింపు అక్రమంగా చేపట్టవద్దని పలువురు ప్రజా ప్రతినిధులు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులంతా రాజకీయ విభేదాలు కూడా పక్కనపెట్టి అభివృద్ధి కోసం, ప్రజలకు రాజ్యాంగ బద్దంగా లభించాల్సిన హక్కుల కోసం, సంక్షేమం కోసం అందరి కృషి చేయాల్సిన అవసరం కూడా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాభివృద్ధి, గ్రామాభివృద్ధి చేసుకునే విధంగా ముందుకు సాగాలన్నారు. అలాగే ప్రభుత్వ భూములు, స్మశాన భూములు తదితర భూములను కబ్జా చేస్తున్నారని గౌరవ సభ్యులు చెపుతున్నారనీ, వాటిపై చర్య తీసుకునే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. అలాగే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనేక సమస్యలు పంచాయితీరాజ్ సమస్యలపై చర్చ జరుగుతున్నప్పుడు ఈ సమావేశానికి ఆ జిల్లా కలెక్టర్ కూడా రావాల్సిందేనని స్పష్టం చేశారు. జెడ్పిఛైర్మెన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ జడ్పి సాధారణ సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెతినతన సమస్యలను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ జీఓ ప్రకారం స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు ఖచ్చితంగా ప్రోటోకాల్ పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా డిఆర్ఓ కొండయ్య, జిల్లా పరిషత్ఇన్‌చార్జ్ సీఈఓ వెంకటసుబ్బయ్య, ఉమ్మడి జిల్లాలకు చెందిన వివిధశాఖల జిల్లా అధికారులు, జడ్పిటీసీలు, ఎంపిపిలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

**- గత ఐదు సంవత్సరాలలో అభివృద్ధి కుంటుపడింది - మంత్రి సత్యకుమార్ యాదవ్**
**- పల్లెలకు పండుగ కళవచ్చింది - అభివృద్ధి వైపు అడుగులు**
**- టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరాం**





సిసిరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్ , సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్



పల్లెపండుగ వారోత్సవాలలో మాట్లాడుతున్న టిడిపి ఇంచార్జ్ శ్రీరాం

**బత్తలపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పాలనలో గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యమని, గడచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని వైద్య, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని మాల్యవంతం గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమంలో మంత్రితో పాటు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరాంలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్‌యాదవ్‌మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి పాలనలో రాష్ట్రంలోఅభివృద్ధికి అడుగులు పడుతున్నాయన్నారు. ప్రదాని నరేంద్రమోడి, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు. ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల చొరవతో ఉపాధి హామీ పథకం నిదులు రూ. 4,500కోట్ల వ్యయంతో 13326 గ్రామసభలలో 30వేల వివిద రకాల పనులు చేపట్టడానికి శ్రీకారం చుట్టారన్నారు. రాబోయే రోజులలో ఆయా గ్రామపంచాయితీలలో గ్రామసభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను మీరే నిర్ణయించవచ్చునన్నారు. గ్రామాల అభివృద్ధి జరిగితేనే దేశం అభివృద్ధి చెరెదుతుందన్నారు. దేశంలో ఏరాష్ట్రంలోలేని విధంగా ఏపిలో మాత్రమే పల్లెపండుగలు జరుగుతున్నాయన్నారు. పండుగలు వస్తుంటాయ్, పోతుంటాయ్ అయితే గ్రామాలలో నిజమైనపండుగ ఇప్పుడే వచ్చిందన్నారు. ధర్మవరానికి నేను ఎంఎల్ఏ, మంత్రిని కాదని మీకుటుంబ సభ్యుడినేనన్నారు. ఎక్కడి నుండో వచ్చిన నన్ను కేవలం 39రోజుల లోనే గెలిపించారని, నియోజకవర్గ ప్రజలు, పరిటాల శ్రీరాం సహకాంర మరులేనిదన్నారు. అందరి సహకారంతో ఆదర్శ నియోజక వర్గంగా ధర్మవరం అభివృద్ధి చేస్తానన్నారు. ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరాం మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా గుంతలు పడిన రోడ్లతో ప్రజలు నరకం చూశారన్నారు. కనీసం కొన్ని గ్రామాలలో రోడ్లను చూసి వివాహానికి వదువును ఇచ్చేందుకు వెనుకడుగు వేశారంటే రోడ్ల దుస్థితి ఎలా వుండేదో వుహించుకోవచ్చునన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే రోడ్లకు మోక్షం కలిగిందన్నారు. గత రెండు మాసాల క్రితం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ఎటువంటి పనులు చేపట్టాలి, ఎలాంటి అభివృద్ధి జరగాలన్నది ప్రజలే నిర్ణయించే విదంగా మార్పు తీసుకువచ్చారన్నారు. గ్రామసభలలో తీర్మాణం చేసిన తరువాతనే పనులు జరుగుతాయన్నారు. ధర్మవరం నియోజక అభివృద్ధిని మన కుటుంభ సభ్యుడు అభివృద్ధి చేసి చూపుతాడని శ్రీరాం పేర్కొన్నారు.అంతకు మునుపు గ్రామంలో 10లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు వారు భూమిపూజ చేశారు. అంతకు ముందు గ్రామానికి చేరుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరాంకు కూటమి నేతలు ఘణస్వాగతం పలకగా, మహిళలు హారతిపట్టారు. ఆ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, డైరెక్టర్ కాటమయ్య, జెడ్పిటిసి కోటి సుధ,సర్పంచు దేవి, ఆర్డీఓ మహేష్, డ్వామా పిడి విజయ్ ప్రతాప్, పంచాయితీ రాజ్ డిఈ శ్రీరాములు, ఎంపిడిఓ నరసింహనాయుడు, మండలకన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, బిజెపి మండల కన్వీనర్ వీరనారప్ప టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కీములను బలోపేతంచేసి తాగునీటిని సక్రమంగా సరఫరా చేయండి

**-ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**-ఉదిరిపికొండ-ఉరవకొండ పైప్‌లైన్‌తోపాటు ఇంద్రావతి హంద్రీనీవా కాలువ నుండి పైప్‌లైన్ ఏర్పాటుకు ఆదేశం**





తన క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో తాగునీటి సరఫరా సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , హంద్రీనీవా అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ప్రస్తుతమున్న తాగునీటి పథకాలను బలోపేతం చేసుకొని నీటి పంపింగ్ సరఫరా వ్యవస్థలను ఆధునీకరిం చుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్యపన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి సరఫరాపై ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మురళీధర్, పీఏ టు ఎస్ఈ (డీఈఈ) శ్రీరాములు, ఉరవకొండ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఐదుమండలాల ఏఈలతోసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కూడేరు మండలం ఉదిరిపికొండ నుండి ఉరవకొండ వరకు తాగునీటి పైప్‌లైన్ పనులు చేపట్టాలన్నారు. ఇంద్రావతి గ్రామంవద్దగల హంద్రీనీవా కాలువ నుండి రా వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పీఏబీఆర్ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకానికి అదనపు మోటార్లు ఏర్పాటు చేయాలని, నింబగల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులవద్ద మైక్రో ఫిల్టర్లు ఏర్పాటు చేయాలని ఇందుకోసం జేజేఎం, ఇతరత్రా నిధులను వినియోగించాలని, అవసరమైతే ఆయా పనుల కోసం నిధులను కేటాయిస్తామన్నారు. వచ్చే వేసవిలో తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తి స్థాయిలో నింపుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, కూడేరు మండలాల ఏఈలు ఐజయ్య, మంజునాథ్, ముజామిల్, దివ్య పాల్గొన్నారు.

**హంద్రీనీవా అధికారులతో సమీక్ష :**

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హంద్రీనీవా అధికారులతో తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉరవకొండ నియోజకవర్గంలోని హంద్రీనీవా కాలువ స్థితిగతులు, డిస్ట్రిబ్యూటరీలు, పిల్లకాలువలు, చెరువులకు నీళ్ల అందించడంపై హంద్రీనీవా సీఈ, ఎస్ఈ నాగరాజు ఇతర అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు అదేశాలు జారీ చేశారు.

# వెబెక్స్ ద్వారా ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**-ఇన్సూరెన్స్‌పై అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కేంద్ర ప్రభుత్వం సమావేశం**

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో జరిగిన ఇన్సూరెన్స్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెబెక్స్ ద్వారా పాల్గొన్నారు. శనివారం దేశ రాజధాని న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఇనూరెన్స్‌పై సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణం నుండి వెబెక్స్ ద్వారా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

ఉరవకొండలోని నుండి వెబెక్స్‌లో ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ →



# బిజెపిలోకి కాంగ్రెస్ సీనియర్ నేత




బిజెపిలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

**హిందూపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన సీనియర్ నేత ఈడిగ ఆదిమూర్తి భారతీయ జనతాపార్టీలో చేరారు. ధర్మవరంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆదిమూర్తికి బిజెపి కండువావేసి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ పార్టీలోకి ఆహ్వానించారు. సీనియర్ నేత బిజెపిలోకి రావడంతో హిందూపురం ప్రాంతంలో పార్టీ మరింత పటిష్టం అవుతుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాగా 1985లో హిందూపురం అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆదిమూర్తి రంగంలోకి దిగి ఎన్‌టిఆర్‌పై పోటీ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, ఉమ్మడి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షునిగా వివిధ పదవుల్లో పనిచేశారు. ప్రస్తుతం హిందూపురం ఈడిగ సంఘం గౌరవాధ్యక్షునిగా ఆయన కొనసాగుతున్నారు. ధర్మవరంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ మోర్చా ఎస్‌సి అధ్యక్షునిగా లాల్‌సింగ్‌ఆర్య, పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, బిజెవైఎం అధ్యక్షులు రవితేజరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్, తదితరులు పాల్గొన్నారు.

# పనులు నాణ్యంగా, వేగవంతంగా పూర్తి చేయండి

**-కొనకొండ్లలో సిమెంటు రోడ్ల నిర్మాణాలకు భూమిపూజలతో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

రోడ్డు నిర్మాణాలను నాణ్య ంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమి టీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి సూచించారు. నియోజక వర్గం లోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని మాలగే రిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద ఏర్పాటు చేయనున్న సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరై భూమిపూజచేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ కొనకొండ్ల గ్రామంలో 65 లక్షల రూపా యలతో వివిధ ప్రాంతాల్లో 9 సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఉపాధి నిధులు మంజూరు అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంచర్ల ఇందిరమ్మ, మండల ఇంజనీర్ మణిభూషణ్, ఎంపీటీసీలు పాపన్న, ముద్దయ్య, మునయ్య, గ్రామ పెద్దలు రామచంద్ర, లాలెప్ప, గురుప్రసాద్, గురు, హనుమంతు, గోపాల్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో హంద్రీనీవా ద్వారా చెరువులను నింపండి

## - మంత్రిని కోరిన ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి.

**పుట్టపర్తి టౌన్ అక్టోబర్ 19ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లాలో అత్యంత వెనుకడబిన పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని చెరువును హంద్రీనివా ద్వారా నింపాలని జిల్లా అధికారులను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కోరారు.శనివారం అనంతపురం ఉమ్మడి జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడా రు.నియోజకవర్గంలో ఉన్న చెరువులను నింపాలని ముఖ్యంగా కొత్తచెరువు,బుక్కపట్నం,మండలంలోని అన్ని చెరువలకు ముందుగా నీరు ఇవ్వాలని జిల్లా ఇరిగేషన్ అధికారులను కోరారు.హంద్రీనీవా కాలువ చాలా చోట్ల తెగిపో యాయని,దీనివల్ల మిగతా ప్రాంతాలకు నీరు పంపీణీ ఆలస్యం అవుతోందని చెప్పారు.వీటికి వెంటనే మరమ్మత్తులు చేపట్టి చెరు వులకు నీళ్ల ఇవ్వాలని కోరారు.ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అడిగిన ప్రశ్నలకు కాలువ మరమ్మత్తుల ను అత్యవసర పనుల కింద చేపట్టి కృష్ణాజలాలను అన్ని చెరువులకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం సూచించినట్లు ఇరిగేషన్ అధి కారులు సమాధానం ఇచ్చారు.కొత్తచెరువు మండలంలోని బైరాపురం పంచాయతీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. ఓడి చెరువ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి శిథాలావస్థకు చేరుకుం దని నూతన ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం పాత బడటంతో వర్షాలకు మొత్తం కారుతోందని అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. అలాగే పుట్టపర్తి నియో జకవర్గంలో చాలా చోట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని జి ల్లా పరిషత్ దృష్టికి తీసు కొచ్చా రు.అలాగే విద్యుత్,( తాగునీరు, పారిశు ధ్యనికి నిధులు మం జూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూ రరెడ్డి కోరారు .సత్య సాయి అన ంతపురం ఉమ్మడి జిల్లా ల్లో ప్రభుత్వ ఆసు పత్రుల్లో మెరు గైన వైద్యం అందించడానికి తగినంత మంది వైద్య అధికారులను సిబ్బందిని నియమించి ప్రజలకు సరిపడే వైద్య మందులు పరికరాల ను మంజూరు చేసి న్యాయం చేయాలని మంత్రి సత్యకుమార్ ఎమ్మెల్యే పల్లె సింధూ రరెడ్డి కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతై నా ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశానికి మంత్రి సత్యకుమార్‌తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూ రరెడ్డి,మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,హాజరైయ్యారు.

# అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో**

ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ 10వ ట్రేడ్స్‌మన్, అగ్నివీర్ 8వ ట్రేడ్స్‌మన్ సంబంధించి నవంబర్ 10 నుండి 15వతేదీ వరకు గుంటూరు డిఎస్ఎ స్టేడియంలో కడప రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నారు. అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ 8వ తరగతి ఉత్తీర్ణత, సబ్జెక్ట్ ర్యాలీకి అడ్మిట్ కార్డులు పొందిన కర్నూల్, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు. అనంతపురం, వైఎస్ఆర్‌కడప, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు. బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, సత్యసాయి జిల్లాల అభ్యర్థులు తప్పనిసరిగా తీసుకరావాలన్నారు. వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడిన 12 ఫిబ్రవరి 2024నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం ర్యాలీ సైట్‌కు సంబంధించిన అన్ని పత్రాలు, రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా ఆటోమెటిక్, ఫెయిర్, పారదర్శకంగా వుంటుందని, అభ్యర్థులు ఎవరైనా ఉత్తీర్ణత సాధించడానికి లేదా నమోదు చేసుకోవడానికి సహాయం చేయగలరని క్లెయిమ్ చేసి టౌట్స్ /మోసగాళ్ల నుండి జాగ్రత్తగా వుండాలి, హార్డ్‌వర్క్, ప్రిపరేషన్ మాత్రమే మెరిట్ ప్రకారం వారి ఎంపికను నిర్ధారిస్తుంది. టౌట్‌లు, ఏజెంట్లకు ఎలాంటి పాత్ర వుండదు. అభ్యర్థులు అటువంటి ఏజెంట్లు/ఏజెన్సీలద్వారా ఆకర్షించబడవద్దని సూచించారు.

02ATP27_02ATP27.qxd 19-10-2024 PM 10:42 Page 1



# మండల అభివృద్ధికి సహకరించండి జడ్‌పిటీసి ప్రభావతమ్మ

బ్రహ్మసముద్రం అక్టోబర్ 19 ప్రభాతవార్త,



మంత్రి సత్యకుమార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జడ్‌పిటీసి

అనంతపురంలో జరిగిన జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంకు హాజరైన బ్రహ్మసముద్రం జడ్‌పిటీసి ప్రభావతమ్మ సమావేశంకు హాజరైన మంత్రి సత్యకుమార్‌కు పుష్పగుచ్ఛం అందించారు అనంతరం పలువురు ఎంయల్‌ఏలను కలిసిన అనంతరం సమావేశంలో మాట్లాడుతూ బ్రహ్మసముద్రం మండలం వెనుకబడిన మండలం మండలానికి వెళ్ళాలంటే సరైన రోడ్డుసధుపాయాలు లేవని అన్నారు మండల ప్రాథమిక అరోగ్యకేంద్రంలో గైనికాలజిస్టును నియమించాలని హాస్పెటల్ అభివృద్ధికి నిధులు మంజురుచేయాలని కోరారు. పాలవెంకటాపురంలో హాస్పెటల్ ఏర్పాటు, మండల వ్యాప్తంగావున్న అంగన్‌వాడీలలో మౌళికవసతులు అద్దెకు తీసుకొని అంగన్‌వాడి సెంటర్‌లను నిర్వహిస్తున్న దగ్గర నూతన అంగన్‌వాడి భవనాలను నిర్మించాలని సభాదృష్టికి తీసుకెళ్ళగా మంత్రి సత్యకుమార్ సానుకూలంగా స్పందించి మండల అభివృద్ధికి సహకరిస్తానని అన్నారని తెలిపారు.

# పడమటి కోడిపల్లిలో పల్లెపండుగ అభివృద్ధి పనులకు శ్రీకారం



కార్యక్రమంను ప్రారంభిస్తున్న ఎంపిడీఓ

బ్రహ్మసముద్రం అక్టోబర్ 19 ప్రభాతవార్త,

మండంలోని పడమటి కోడిపల్లిలో పల్లెపండుగ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ నందకిశోర్ తెదేపా కార్యకర్తలతో కలిసి అభివృద్ధిపనులను ప్రారంభించారు పల్లెలు అభివృద్ధి చేయడంలో భాగంగా గ్రామాలలో సిమెంట్ రోడ్లు, ఉపాధిహామిలో పశువులషెడ్‌లు. తాగునీటి అవసరాలు తీర్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడంలో భాగంగా పల్లెపండుగ ద్వారా అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం ముందుందని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో బియఫ్‌టి వన్నూరుస్వామి, కార్యకర్తలు మాజి సర్పంచ్ బసవరాజు, రవి, మల్లి, శంకర్‌గౌడ్, చంద్ర, మంజునాథ, మంగళమ్మ, దారవ్వ, రంగస్వామి, చన్నమల్ల, నగేష్, ప్రకాష్, బసన్న తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపండుగ అభివృద్ధి పనులకు శ్రీకారం

బ్రహ్మసముద్రం అక్టోబర్ 19 ప్రభాతవార్త,



భూమిపూజ చేస్తున్న కన్వినర్ శ్రీరాములు

మండంలోని పాలవెంకటాపురంలో పల్లెపండుగ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల కన్వినర్ పాలబండ్ల శ్రీరాములు, ఎంపిడీఓ నవదకిశోర్‌తో కలిసి తెదేపా కార్యకర్తలతో కలిసి సిమెంట్‌రోడ్డుకు భూమిపూజచేసి అభివృద్ధిపనులను ప్రారంభించారు పల్లెలు అభివృద్ధి చేయడంలో భాగంగా గ్రామాలలో సిమెంట్ రోడ్లు, ఉపాధిహామిలో పశువులషెడ్‌లు. తాగునీటి అవసరాలు తీర్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడంలో భాగంగా పల్లెపండుగ ద్వారా అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం ముందుందని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

బెలుగుప్ప, అక్టోబర్ 19 ప్రభాతవార్త





బిడ్జీ పైనుండి కిందపడి మృతి చెందిన గంగాధర్

మండల పరిధిలోని కాలువపల్లి బిడ్జీపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముద్దనాయనిపల్లి గ్రామానికి చెందిన గంగాధర్ (25) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు. అనంతపురం నుండి గంగాధర్ స్వగ్రామానికి ద్విచక్రవాహనంలో వెళుతున్న సమయంలో అతివేగం కారణంగా బిడ్జీపై నుండి వాహనం అదుపుతప్పి కిందకు ముళ్లపొదల్లో పడిపోయాడు. దీంతో గ్రామానికి చెందిన వారు అక్కడికి వెళ్లి పరిశీలించగా అతను అప్పటికే మృతి చెందాడు. బెలుగుప్ప ఎస్ఐ శివ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

రాయదుర్గం రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



మృతి చెందిన బొమ్మన్న ఫైల్‌ఫోటో

మండల పరిధిలోని మల్లాపురం తాండ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి పట్టణానికి చెందిన బొమ్మన్న(45) మృతి చెందిన సంఘటన శనివారం సాయంకాలం చోటు చేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని సిద్దేశ్వర కాలనీలో నివాసం ఉంటున్న బొమ్మన్న అనే వ్యక్తి మల్లాపురం తాండ గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిన ఘటనలో మృతి చెందినట్లు తెలిపారు. ఆంధ్రసరిహద్దు ప్రాంతమైన కర్ణాటకలోని పెదరగుడ్డం వద్ద మొక్కజొన్న పొలంలో పనికి వెళ్లి తిరిగి శనివారం సాయంకాలం వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. స్థానికులు మృతుని కుమారునికి సమాచారం ఇవ్వడంతో కుమారుడు సంఘటనా స్థలానికి చేరుకొని ఆటోలో వెళ్లి బొమ్మన్నను రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి తల్లి, బార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై బాలరాజు ఆసుపత్రికి చేరుకొని దర్యాప్తు చేపట్టి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# వైభవంగా శ్రీవారి ప్రాకారోత్సవం





ప్రత్యేక అలంకరణలో స్వామివారు , శ్రీవారి పల్లకిసేవ

హిందూపురం టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీపేటా వేంకటరమణస్వామి ఆలయంలో శనివారం వైభవంగా శ్రీవారి ప్రాకారోత్సవ సేవ జరిగింది. ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులతో దేవాలయం చుట్టూ గోవింద నామస్మరణల మధ్య భక్తులు పల్లకి సేవ చేశారు.

# వసతి గృహాన్ని తనిఖీ చేసిన జడ్జి

గుత్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తున్న జడ్జి

హైకోర్టు ఉత్తర్వుల మేరకు గుత్తి మండల న్యాయసేవామితి చైర్మన్, 6వ అదనపు జిల్లా జడ్జి బి.సాదంబాబు ఆదేశాల మేరకు గుత్తి సీనియర్ సివిల్ జడ్జి ఎం.కాశీవిశ్వనాథ్ మండలంలోని ఇసురాళ్లపల్లిలోని బిసి బాలుర వసతిగృహాన్ని శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి హాస్టల్‌లో వున్న వంటగదులు, వసతి గదులు, బాత్రూంలను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్జి హాస్టల్ వార్డెన్‌తో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పిల్లలకు అందాల్సిన సంక్షేమపథకాలు అందుతున్నాయాలేదా అనిఅడిగి తెలుసుకు న్నారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఒక అర్జీరూపంలో గుత్తి కోర్టులో ఉన్న మండల న్యాయసేవాసమితిలో ఫిర్యాదు చేసిన తక్షణమే సహాయక చర్యలు తీసుకుంటామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ప్యానల్ అడ్వకేట్ వి.సి గంగాధర్‌కుమార్, టైపిస్ట్ ఎస్.సాదిక్‌వలి, హాస్టల్ వార్డెన్, పారా లీగల్ వాలంటరీ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

# పంది అడ్డురావడంతో ద్విచక్ర వాహనంపై నుండి వ్యక్తి కిందపడి తీవ్ర గాయాలు

రాయదుర్గం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



తీవ్రంగా గాయపడిన వ్యక్తి

పట్టణంలో పది అడ్డురావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రాయదుర్గం మండలంలోని ఆయతపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ పనిమిత్తం రాయదుర్గంకు వస్తుండగా కొత్తిగుట్ట వద్ద పది అడ్డురావడంతో అతని తలకు, చేతులలకు, కాళ్లకు తీవ్రగాయాలతో క్రిందకు పడిపోయాడు. వెంటనే స్థానికులు మనించి అతన్ని రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇటీవల రాయదుర్గం పట్టణంలో రోడ్లపై పందులు, కుక్కలు, పశువుల బెడద తీవ్రంగా మారిందని, ప్రయాణికులు వాటివల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు మరెన్ని జరుగుతాయో అన్న భయాందోళన ప్రజల్లో నెలకొందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా పట్టించుకొని రోడ్లపై వాటిబెడద నుండి తొలగించాలని కోరుతున్నారు.

# నిరుపేదలకు తోడుగా అంజుమన్ కమిటి

రాయదుర్గం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



పెళ్లికి విరాళం అందజేస్తున్న దృశ్యం

పట్టణంలోని అంజుమన్ ఏ అజ్మతుల్ ఇస్లాం కమిటి వారు పట్టణంలోని నిరుపేదల ఆడపిల్లల పెళ్లి కొరకు రూ.7వేలు ఆర్థిక సహాయం అందించారు. పేదవారికి కొంత బాసటగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం కమిటి అధ్యక్షుడు బ్రెడ్ శర్మాస్ సూచనల మేరకు ఏకేపీపీస్కూల్ దగ్గర నేడు జరుగుతున్న వివాహానికి రూ.7వేలు చెక్కును కమిటి సెక్రటరీ మహమ్మద్ షఫీ, సభఉ్యలు ఉమ్రలి పెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# పప్పు శెనగ విత్తనం పంపిణీ చేసిన తెదేపా నాయకులు

కణేకల్లు, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



పప్పుశెనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

కణేకల్లు వ్యాప్తంగా ఉన్ననల్లరేగడి భూముల రైతులు తమ పొలాలలో పప్పు శెనగ విత్తనం విత్తు కొనడానికి నవంబర్ 15వరకు అనుకూలంగా ఉంటుందని ఈ అధికారి శ్రావణకుమార్ రైతులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని 12 గ్రామాలలో ఇంకా హనుమాపురం, హనకనహాళ్ తమరైతు సేవా కేంద్రాల నందు తెలుగుదేశం పార్టీ నాయకులు వేలూరు మరియప్ప, జయరామ చౌదరి, నరేంద్రబాబు, ఎస్కె మల్లికార్జున, పప్పు శెనగ రైతులకు పప్పు శెనగ విత్తనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని నల్లరేగడి భూములు రైతులకు 12గ్రామాల్లో రబీ సీజనకు పప్పు శెనగ విత్తనం రైతులకు 25శాతం రాయితీతో రైతు సేవా కేంద్రాలల్లో పంపిణీ చేశామన్నారు. మండలంలోని 2297మంది రైతులకు గాను వేల తొమ్మిది వందల తొంబై ఎనిమితి క్వింటాళ్లకు పప్పుశెనగ రైతులు విత్తనం కోసం తమ పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఒక క్వింటాళ్ల ధర రూ9,400ఉండగా రూ.2,350 25శాతం రాయితీపోనురూ.7,050 రైతులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మరియపపన, హనుమాపురం సర్పంచ్ జయరాంచౌదరి, ఎంపిటిసినరేంద్రబాబు, ఎస్‌కె. మల్లికార్జున, నాగార్జున, శరభన్నగౌడ, రైతుసేవాకేంద్రంసిబ్బంది పాల్గొన్నారు.



పప్పుశెనగను మోసుకెళుతున్న రైతులు

# తహసీల్దార్ కార్యాలయంలోకి వర్షపు నీరు కథనానికి స్పందన

## తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్, కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ ఆర్డీఓ వినూత్న

కంబదూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



తహసీల్దార్ కార్యాలమాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కంబదూరు తహసీల్దార్ కార్యాలయంలోకి వర్షపు నీరు అనే కథనం గురువారం రోజుతెలుగు జాతీయ దినపత్రిక వార్త పత్రికలో ప్రచురితం అయ్యింది. వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అసిస్టెంట్ కలెక్టర్, కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ ఆర్డీఓ వినూత్న శిథిలావస్థకు చేరుకున్న కంబదూరు తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ సహా రిపోర్ట్ అడిగినట్లు తహసీల్దార్ బాలకిషన్ తెలిపారు. నూతన భవనాన్ని నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ కలెక్టర్ తెలిపినట్లు తహసీల్దార్ వెల్లడించారు. అంతవరకు భవనం మార్పు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.

# ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ కానుకను సద్వినియోగం చేసుకోండి

డి.హీరేహాళ్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

అనంతపురం, సత్యసాయి జిల్లా ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ కానుకకు సంబందించిన ఈ పెన్షన్‌కు అర్హులకు సంబందించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరిపాలన అధికారి బలరామారావు శనివారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. తలసేమియా, పికిల్ అనిమియా, బోదకాలు, పక్షవాతము, అక్సిడెంట్‌లో వీల్ ఛైర్‌కు పరిమితం ఐన వారు, డయాలిసిస్, కిడ్నిని తొలగించుకున్న వారు, కుష్టువ్యాధి, గుండె, లివర్, కిడ్నిని మార్పిడి చేసుకున్న వారి మెడికల్ బోర్డు సర్టిఫికెట్ జారీ కొరకు

# సమత ఆధ్వర్యంలో ఫ్రీడం ఫర్ వాక్ ర్యాలీ

పెనుకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



ర్యాలీలో పాల్గొన్న సమత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఆదిరానారాయణరెడ్డి, విద్యార్థులు

స్థానిక పట్టణంలో సమత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ ఫర్ వాక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పట్టణంలోని ప్రైవేటు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ పట్టణంలోని గర్ల్స్‌హైస్కూల్ నుంచి కృష్ణదేవరాయల, తెలుగు తల్లి, అంబేద్కర్ సర్కిల్‌ల మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఆదినారాయణరెడ్డి, సిబ్బంది వెంకటేశ్వర్లు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హాస్టల్‌ను తనిఖీ చేసిన సివిల్ జడ్జి రమ్య

డి.హీరేహాళ్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



సోమలాపురం హాస్టల్‌ను విజిట్ చేస్తున్న మేజిస్ట్రేట్

రాయదుర్గం జూనియర్ సివిల్ జడ్జి రమ్య సోమలాపురం హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. శనివారం డి.హీరేహాళ్ మండలంలోని సోమలాపురం గ్రామంలోని బీసీ ప్రభుత్వ వసతి గృహాన్ని ఆమె తనిఖీలు చేశారు. ఈ నేపథ్యంలో హాస్టల్‌లలో సదుపాయాలు, భవనాల పరిస్థితులను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వార్డన్ సత్యనారాయణకు పలు సూచనలుచేస్తూ మరుగుదొడ్లు, విద్యార్థుల గదులుసక్రమంగా మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె వార్డన్‌కు ఆదశాలుజారీ చేశారు. ఆమె వెంట డి.హీరేహాళ్ పోలీసులు, సిబ్బంది ఉన్నారు.

# కంది పంటను పరిశీలించిన వ్యవసాయాధికారులు

విడపనకల్లు, అక్టోబర్ 19 ప్రభాతవార్త



కంది పంటను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని పొలికి, హాంచనహాల్ గ్రామాల్లో రైతులు సాగుచేసిన కంది పంటను శనివారం వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి పెన్నయ్య మాట్లాడుతూ రైతులు 18 వేల ఎకరాల్లో కంది పంటను సాగుచేసినట్లు తెలిపారు. ప్రస్తుతం కంది పూత ప్రారంభమైందని ఈ సమయంలో కాయతొలుచు పురుగు గుడ్డు పొదిగే సమయం కావునా రైతులు అప్రమత్తంగా వుండి పురుగు నివారణకు మొదట వేపనూనె 5 మిల్లీలీటర్లు, మోనోక్రోటోపాస్ మూడు మిల్లీలీటర్లు లేదా లీటర్‌కు ఆసిఫెట్ మూడు గ్రాములు కలుపుకుని పిచికారి చేయడం వల్ల కాయతొలిచే పురుగు ఉదృతి తగ్గుతుందని దిగుబడి పెంచుకునేందుకు అవకాశం వుంటుందని తెలిపారు. రైతులు ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. పంట నమోదు చేయించుకోవడం వల్ల ఉచిత పంటల బీమా, ఇన్‌ఫుట్ సబ్సిడీ, గిట్టుబాటు ధర, ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల రాయితీ పథకాలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ అశోక్‌కుమార్, రమేష్‌నాయక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రీసర్వేను పకడ్బంధీగా నిర్వహిస్తాం

## – తహశీల్దార్ నటరాజ్

ధర్మవరం రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో రీ సర్వేను ప్రభుత్వ ఆదేశాల మేరకు చట్టపరంగా నియమ నిబంధనల ప్రకారం పూర్తి చేస్తామని తహశీల్దార్ నటరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని తుమ్మలలో జరుగుతున్న రీ సర్వే గ్రామసభలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రైతుల వద్ద రీసర్వే అభ్యంతరాల దరఖాస్తులు కూడా స్వీకరించారు. తదుపరి ఈ దరఖాస్తులపై త్వరలోనే విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేకూరేలా కృషి చేస్తామన్నారు. ఈనెల 21న రాయలచెరువు, 22న గోట్లురు, 23న దర్శనమలలో రీ సర్వేపై గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కావునా ఆయా గ్రామాల రైతులు, ప్రజలు ఈ గ్రామసభలకు తరలిరావాలన్నారు. గ్రామ సమస్యలు కూడా తెలుసుకునే అవకాశం ఈ సభలో వుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటి తహశీల్దార్ రమణబాబు, డిప్యూటి ఇన్‌స్పెక్టర్ అంజలీదేవి, మండల సర్వేయర్ మంజులాదేవి, విఆర్‌ఓలు లక్ష్మీనరసమ్మ, నారాయణస్వామి, విలేజ్ సర్వేయర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి

## - ఎస్ఐ శ్రీనివాసులు

ధర్మవరం రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త



ఎస్ఐ శ్రీనివాసులు

మండలంలోని గ్రామాల్లో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని నూతన రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ధర్మవరం రూరల్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ నరేంద్ర రొద్దం మండలానికి బదిలీపై వెళ్లారు. బత్తలపల్లిలో పనిచేస్తున్న శ్రీనివాసులును బదిలీపై ధర్మవరం రూరల్‌కు ఉన్నతాధికారులు పంపడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రజలు జీవించాలన్నారు. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. శాంతిభద్రతల విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తామని, ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా వుంచడం జరుగుతుందన్నారు. ఇసుక అక్రమ రవాణా, పేకాట, మట్కా లాంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటానని, శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే సహించేదిలేదని ఆయన స్పష్టం చేశారు. రూరల్ పోలీసుస్టేషన్‌లో సిబ్బంది నూతన ఎస్ఐ శ్రీనివాసులుకు పుష్పగుచ్చాలు అందచేసి అభినందన శుభాకాంక్షలు తెలియచేశారు.

# బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన

విడపనకల్లు, అక్టోబర్ 19 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండలంలోని గడేకల్లులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థినిలకు బాల్య వివాహాలపై ప్రధానోపాధ్యాయులు మనోహర్, అంగన్‌వాడి సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థినిలకు తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే తమ దృష్టికి తీసుకరావాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి సిబ్బంది వి.రమాదేవి, గ్రామ రెవెన్యూ అధికారి, తేదేపా నాయకులు భీమలింగప్పచౌదరి, శ్రీనివాసులు, చక్రవర్తి, అంగన్‌వాడి టీచర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు పరిసరాల పరిశుభ్రతకోసం స్వచ్ఛత చేపట్టాం

## -జూనియర్ సివిల్ జడ్జి కె రాకేష్

పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త



1కోర్టు పరిసరాలను శుభ్రం చేస్తున్న జడ్జి

కోర్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛత సేవా కార్యక్రమం చేపట్టినట్లు పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి కే రాకేష్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి కోర్టు పరిసరాలను సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ప్రతినెల మూడవ శనివారం కోర్టు పరిసరాల శుభ్రత కోసం స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలను జారీ చేసిందన్నారు. ఇందులో భాగంగా కోర్టు పరిసరాలతో పాటు కార్యలయపు ఆవరణను శుభ్రం చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రధానంగా స్వచ్ఛత కార్యక్రమం ప్రతి ఒక్కరూ పాటించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోంటే అరోగ్యకరసమాజానికి దోహదం కలుగుతుందని జడ్జి అభిలషించారు. సిబ్బందితో కలసి కోర్టు పరిసరాల్లోని చెత్తను ఆయన చెత్తను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అధ్యక్షుడు కత్తి గంగిరెడ్డి, న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# అమరవీరుల వారోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

పుట్టపర్తి (కల్చరల్) అక్టోబర్ 19 ప్రభాతవార్త



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పి వి.రత్న

ఈ నెల 21 నుండి 31 వరకు జిల్లా పోలీస్ కార్యలయ ఆవరణలో నిర్వహించనున్న పోలీస్ అమరవీరుల వారోత్సవాల ఏర్పాట్లను శనివారం జిల్లా ఎస్పీ వి.రత్న పర్యవేక్షించారు. ఇప్పటికే జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. వీటిని ఎస్పీ పుట్టపర్తి డిఎస్పీ విజయ్‌కుమార్, ఏఆర్ డిఎస్పీ జెడ్ విజయ్‌కుమార్ లతో కలిసి సమీక్షించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని సద్దం చేసుకోవాలని ఎస్పీ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఏర్పాట్లు కార్యక్రమంలో ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఏఆర్ ఆర్ఐ లు చంద్రశేఖర్, వళి, ఆర్ఎస్ఐలు వెంకటేశ్వర్లు, ప్రదీప్ సింగ్, వీరన్న, ఏఎస్ఐ శ్రీరాములు సిబ్బంది ఉన్నారు.

# అలరించిన సంగీత గాన కచేరి

పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త

ప్రముఖ ఆధ్యాత్మికేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతినిలయంలో కర్నాటక భక్తుల రెండురోజుల పర్తియాత్రలో భాగంగా నిర్వహించిన సంగీత గాన కచేరి చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఉత్తర కర్నాటకకు చెందిన సుప్రసిద్ధ గాయకురాలు బాండేకర్ యరియు వారి బృందం సాయికుల్వంత్ సభామండపంలో ప్రదర్శించారు. అనంతరం కర్నాటక సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు పద్మనాభ పాయ్ మాట్లాడుతూ సేవా సంస్థల ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను తెలియజేశారు. ఈ సందర్భంగా 1968 అక్టోబర్ 23న శ్రీసత్యసాయి బాబా వారు కర్నాటకను సందర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం సంగీత గాయకుల బృందాన్ని ట్రస్ట్ వర్గాలు సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది కర్నాటక భక్తులతో పాటు సాయివిద్యార్థులు పాల్గొన్నారు.



కచేరి నిర్వహిస్తున్న బాండేకర్ బృందం

03ATP27_03ATP27.qxd 19-10-2024 PM 10:44 Page 1



## వైభవంగా శ్రీవారి ప్రాకారోత్సవం

ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త


శ్రీవారి పల్లకీ ఉత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ సంవత్సరం ఆశ్వీయుజ శుద్ధ విదియ శనివారం సాయంత్రం లక్ష్మీనరసింహుని ప్రాకారోత్సవం వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చి గా ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. క్షేత్రం గుండా గలగలపారే నీటి జలపాతాలను తిలకించారు. కాగా ఉదయం శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐను కలసిన టిడిపి నాయకులు

బత్తలపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త


ఎస్ఐను కలసిన టిడిపి నాయకులు

స్థానిక పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా విచ్చేసిన ఎస్ఐ సోమశేఖర్‌ను మండల టిడిపి నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం ఎస్ఐను తెలుగుదేశం పార్టీ తెలుగురైతు అధ్యక్షులు చల్లా శ్రీనివాసులు, సంగాల సూరి, సురేంద్రనాయుడు, విశ్వనాథ్, బాలాంజనేయులు, రవి తదితరులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కలసి ఎస్ఐకు శాలువా కప్పి సన్మానించారు.

## వరదబాధితులకు రూ.10వేలు విరాళం

### - మంత్రికి అందజేసిన రిటైర్డ్ టీచర్

బత్తలపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త


మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు విరాళం అందజేస్తున్న రిటైర్డ్ టీచర్

విజయవాడ వరద బాధితుల సహాయార్థం మండలకేంద్రంలోని టీచర్స్ కాలనీకి చెందిన రిటైర్డ్ టీచర్, టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు చంద్రశేఖర్ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 10వేలు ఆర్థికసాయాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు అందజేశారు. శనివారం పల్లెపండుగ కార్యక్రమంలో పాల్గొనేందుకు మాల్యవంతం గ్రామానికి వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్,టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరాంలు విచ్చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ వరదలు వచ్చిన ప్రాంతంలో ప్రజలు పడిన ఇబ్బందులను కళ్లారా చూశానని, తనవంతుగా వారికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో రూ. 10వేలు అందజేశానన్నారు. మంత్రి, టిడిపి ఇంచార్జ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో వరదలు విలయతాండవం చేశాయన్నారు. వరదలలో ప్రజలు అనేకరకాలుగా నష్టపోయారన్నారు. ఆ నష్టాన్ని పూడ్చటానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేసిన సహాయం పూడ్చలేనిదన్నారు. వరదబాధితులకు అనేక స్వచ్ఛంద సంస్థలతో పాటు అనేకమంది ప్రజలు వారికి తగినంత సహాయం అందించడం గొప్ప మానవతావాదమన్నారు. దాతల సహాయం మరువలేనిదన్నారు.

## శివరామిరెడ్డి, లక్ష్మినరసింహ కాలనీల్లో వర్షపునీరు నిలబడకుండా చర్యలు

### - మంత్రి ఆదేశాలతో కాలనీల్లో పర్యటించిన ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త


వర్షపునీరు నిలబడే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్ సిబ్బంది

పట్టణంలోని శివరామిరెడ్డి, లక్ష్మినరసింహ కాలనీల్లో వర్ష పునీరు నిలబడకుండా ఉపాధి హామీ పథకం ద్వారా గుంతలను పూడ్చివేయడానికి చర్యలు తీసుకొం టున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన ఆయా కాలనీల్లో మండల ఇంజనీర్ రవీంద్ర, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్, మలేరియా సబ్ యూనిట్ అధికారి బి.కోదండరామిరెడ్డి సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించి నీరు నిలబడే ప్రదేశాలను గుర్తించారు. అనంతరం ఎంపీడీఓ ఎక్కడెక్కడ, ఎప్పటి నుంచి పనులు చేపట్టాలన్న విషయమై ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, కాంట్రాక్టర్ ముష్టూరు బాషాతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం పట్టణంలో పర్యటించిన సందర్భంగా ఆయన ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

## వేరుశెనగ పంటకోత ప్రయోగం

### - ఎకరాకు 165 కేజీల దిగుబడి అంచనా వేశామన్న ఏవో, ఏఎస్‌వో

ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త


వేరుశెనగ పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని పెన్నహో బిళం గ్రామంలో శనివారం ఖరీఫ్ పంట కాలంలో రైతులు సాగు చేసిన వేరుశెనగ పంట దిగుబడిని అంచనా వేయడానికిగాను పంటకో త ప్రయోగం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ పర్యవేక్షణలో ఏఎస్‌వో హైమావతి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన రైతు రామకృష్ణ పొలంలో ఐదు ఇన్‌టూ ఐదు మీటర్ల విస్తీర్ణంలో పంటను తొలగించి కాయలను తొలచి తూకంవేసి దిగుబడిని అంచనా వేయగా 1,650 గ్రాముల దిగుబడి వచ్చింది. దీని ప్రకారం ఎకరాకు 165 కేజీల దిగుబడి వచ్చినట్లు అంచనా వేశామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ చిక్కన్న, రైతులు నరసింహులు, కుళ్లాయప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి అవతార ప్రకటన చేసింది ఉరవకొండలోనే..!

### - నేడు శ్రీ సత్యసాయి అవతార ప్రకటన దినోత్సవం సందర్భంగా రథోత్సవం

ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త


బాబా ధ్యానం చేసిన రాతిగుండువద్ద బాల సాయిబాబా విగ్రహంను ప్రతిష్టించిన దృశ్యం

ప్రపంచానికి ప్రేమ తత్వాలను బోధిస్తూ ప్రసిద్ధి చెందిన సత్యసాయి బాబా తల్లిదండ్రులు పెట్టిన సత్యనారాయణరాజు పేరుతో పిలువబడి తన 14వ యేట సత్యసాయిబాబాగా ప్రకటించుకుంది ఉరవకొండలోనే. 1926 నవంబర్ 23న జిల్లాలోని పుట్టపర్తిలో పెదవెంకమరాజు, ఈశ్వరాంబ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించిన సత్యనారాయణరాజు దాదాపు యేదాడిపాటు తన విద్యాభ్యాసాన్ని ఉరవకొండలోని శ్రీ కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పండితుడిగా పనిచేస్తున్న సోదరుడు శేషమరాజు వద్దవుండి ఆయన విద్యాభ్యాసం కొనసాగించారు. ఆ సమయంలోనే మౌనంగా ఉండటం, తనకు ఇష్టమైనప్పుడు పాఠశాలకు సమీపంలోని అబ్కారి ఇన్స్‌పెక్టర్ బంగళా ఆవరణంలోని పెద్ద రాతి గుండుపై కూర్చునేవారని సమాచారం. 1940 అక్టోబర్ 20న పాఠశాలకు వెళ్లిన ఆయన తిరిగి వస్తూ ఇంటి వద్దకు రాగానే తన చేతిలోని పుస్తకాల సంచిని ఇంటిలోపలికి విసిరేసి “మాయ వీడినది, నేను సత్యనారాయణుడను కాను సత్యసాయి బాబాను నేను నా కర్తవ్యాన్ని నిర్వహించాల్సి ఉంది, నన్ను నా భక్తులు పిలుస్తున్నారు, నేను వెళ్తున్నానంటూ” వెళ్లి అబ్కారి ఇన్‌స్పెక్టర్ బంగళా ఆవరణలోని రాతిగుండుపై కూర్చుండిపోయారు. 14 సంవత్సరాల బాలుడు ఈవిధంగా మాట్లాడటం చూసి శేషమరాజు భార్య ఆశ్చర్యం చెంది వారించేందుకు యత్నించారు. అయితే ఆయన ఎంతవారించినా వినకుండా వెళ్లి రాతిగుండుపై ధ్యానంలో మునిగిపోయారు. భవబంధాలు వీడి తన భక్తుల కోసం నిర్వహించాల్సిన కర్తవ్యం కోసం వెళ్తున్నానని వెళ్లిన ఆయన గూర్చి ఉరవకొండ ప్రజలకు తెలిసి భక్తులు మెల్లమెల్లగా ఆయన కూర్చున్న స్థానం వద్దకు చేరుకోసాగారు. మానవజాతిని అసత్యంవైపు నుండి సత్యంవైపుకు, చీకటి నుండి వెలుగువైపుకు నడిపించే గురుచరణములను పూజించి దుర్భరమైన సంసార సాగరాన్ని దాటడానికి ప్రయత్నించదని ప్రభోదిస్తూ తొలిసారిగా “మానస భజరే గురు చరణం” అన్న భజన గీతాన్ని భక్తులతో ఆలపింప చేశారని చెబుతారు. సత్యనారాయణ రాజు అవతార ప్రకటన విషయాన్ని శేషమరాజు ద్వారా తెలుసుకున్న తల్లిదండ్రులు ఉరవకొండకు చేరుకుని బాబాను అతికష్టం మీద ఒప్పించి జన్మస్థలమైన పుట్టపర్తికి తీసుకెళ్లారు. ఆయన అక్కడ నుండి ప్రేమతత్వాన్ని చాటి దేశవిదేశాల్లో సైతం కోట్లాది మంది భక్తులను సంపాదించుకున్నారు. సత్యసాయి ఉరవకొండ నుండి వెళ్లిపోయి తాను మహాభినిష్క్రమణం పొందిన 2012 సంవత్సరం ఏప్రిల్ 24వ తేది వరకు ఒక్కసారి కూడా తిరిగి ఉరవకొండకు రాకపోవడం విశేషంగా చెప్పాలి. బాబా అవతార ప్రకటన గావించిన ఉరవకొండ పేరు మాత్రమే చరిత్ర పుటల్లో నిలువగా ఆయన జన్మస్థలమైన పుట్టపర్తి తరహాలో అభివృద్ధికి మాత్రం నోచుకోలేదు. కాగా ఉరవకొండ ప్రాంతంలో అధికంగా వున్న ఆయన భక్తులు బాబా ధ్యానం చేసిన గుండుకు గుడినికట్టి బాలసాయి విగ్రహాన్ని ఏర్పాటుచేసి, ధ్యానమందిరాన్ని నిర్మించి నిత్య పూజలతోపాటు ప్రతి యేడాది జన్మదిన వేడుకలను ఆరాధనలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉరవకొండలో ఆయన నివశించిన ఇళ్లు పూర్తిగా శిధిలమైపోగా ఇటీవలే దాన్ని పునఃనిర్మించారు. నేడు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రథోత్సవం నిర్వహించనున్నారు.


బాబా విద్యాభ్యాసం చేసిన శ్రీకరిబసవస్వామి బోర్డు ఉన్నత పాఠశాల

## కొంకల్లు ఎస్.రాయాపురంలో పల్లెపండుగ

గుడిబండ అక్టోబర్ 19 ప్రభాతవార్త;

మండల పరిధిలో ని కొంకల్లు, ఎస్.రాయాపురం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగను ఘనంగా నిర్వహించారు. పల్లె పండుగ వారోత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపిడి లక్ష్మీనారాయణ, తేదేపా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మండల అధ్యక్షుడు మద్దనకుంటప్ప, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి లు గోకులం షెడ్డుకు శంకుస్థాపన, సిసి రోడ్లకు భూమి చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ గంగాధర్, ఈఓఆర్డీ నాగరాజునాయక్, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్, హరీష్, ఈసి.లక్ష్మానాయక్, ఏపిఓ భార్గవి, టెక్నికల్ అసిస్టెంట్ పవిత్ర, ఫీల్డ్ అసిస్టెంట్లు నటరాజు, గోవిందరాజు, క్లస్టర్ ఇంఛార్జ్ లక్ష్మీనరసప్ప, నాగేంద్రప్ప, రామతమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్‌భవ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

గుత్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త


వైద్యాధికారి ఎల్లప్ప మాట్లాడుతున్న దృశ్యం

ఆయుష్మాన్ భవ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి గుత్తి ప్రభుత్వవైద్యశాల సూపరింటెండెంట్ ఎల్లప్ప పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ పథకంపై శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఎల్లప్ప మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు, చెవి, ముక్కు, గొంతు, మానసిక ఆరోగ్యానికి సంబంధించి రోగులకు స్పెషలిస్టు డాక్టర్లచే వైద్య సదుపాయం కలదన్నారు. ఆయుష్మాన్‌భవ పథకాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరమేశ్వర్, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తిలో రెండు గృహాలు నేలమట్టం

గుత్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త


గృహాలు కూలిన దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తిఆర్ఎస్‌లోని రోప్ మఖాన్ దర్గా సమీపంలో రెండు గృహాలు వర్షం దాటికి నేలకూలాయి. అల్పపీడం కారణంగా గత మూడు రోజులుగా వరుసగా వర్షాలు కురవడంతో అల్లాబకాష్, సాదిక్‌వలి అనే ఇరువురి గృహాలు కుల్లకూలాయి. ఈ సంఘటనతో బాధితులకు ఆర్థికంగా నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## గుత్తిలో ఇరువర్గాల ఘర్షణ

గుత్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో శుక్రవారం రాత్రి మహమ్మద్‌సుబానీ గ్యార్మీ వేడుకలో రెండువర్గాలు ఘర్షణకుదిగాయి. ఈ నేపథ్యంలో ఓ యువకునిపై బండగేరికి చెందిన వారు దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనను దృష్టిలో వుంచుకుని మరోవర్గం వారు రెండు వాహనాల్లో వెళ్లి బండగేరిలో దాడికి యత్నించారు. అయితే ఈ సంఘటనపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

## గృహప్రవేశ వేడుకలో మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్

గోరంట్ల, అక్టోబర్ 19 ప్రభాతవార్త


గృహప్రవేశ వేడుకలో మాజీ మంత్రి

గోరంట్ల మండలం శెట్టి చిన్నయ్యపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన వైసిపి నాయకులు బోయ సోము నూతన గృహప్రవేశానికి మాజీ మంత్రి, శ్రీసత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్ గ్రామంలోకి చేరుకోగానే స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు పార్టీ మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాఖ మంత్రి గారు గోరంట్లలో వైద్యుల కొరత తీర్చండి

### -జిల్లా సర్వసభ్య సమావేశంలో మంత్రిని కోరిన జిల్లా కో అప్షన్ మెంబర్ ఎహెచ్ బాష

గోరంట్ల, అక్టోబర్ 19 ప్రభాతవార్త


జిల్లా కో అప్షన్ మెంబర్ (ఫైల్‌ఫోటో)

గోరంట్ల ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత తీర్చాలని జెడ్‌పి సమావేశంలో వైద్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్, కలెక్టర్ దృష్టికి జిల్లా కో అప్షన్ మెంబర్ ఎహెచ్ బాష తీసుకొచ్చారు. గతంలో ఏడుగురు వైద్యులు వుండేవారని ప్రస్తుతం ముగ్గురు వుండగా ఇద్దరు డిప్యూటేషన్‌పై వచ్చి వెళుతున్నారని తెలిపారు. రెగ్యులర్‌గా గైనకాలజిస్ట్, పిల్లల స్పెషలిస్టు లేరని చెప్పగా స్పందించిన మంత్రి అక్కడే వున్న డిఎంహెచ్ఓతో మాట్లాడి వెంటనే వైద్యుల నియామకం చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జనాభా ఎక్కువగా వున్న మండలం, పట్టణం కావడంతో ఆసుపత్రిలో తాగునీరు. ఇతర సౌకర్యాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి ఆధ్వర్యంలో రేపు గోరంట్లలో ప్రజాదర్బార్


సభావేదికను పరిశీలిస్తున్న అధికారులు

గోరంట్ల, అక్టోబర్ 19 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణం వెలుగు కార్యాలయంలో సోమవారం రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవిత ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ తెలిపారు. వెలుగు కార్యాలయం వద్ద నిర్వహించే ప్రజాదర్బార్ వేదికకు సంబంధించి ఏర్పాట్లను టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, బాచన్నపల్లి బాలకృష్ణ, పులేరు నరేష్, ఉత్తమరెడ్డి, గోల్డ్‌షాప్ నిమ్మల శ్రీధర్, తదితరులతో పాటు స్థానిక సిఐ శేఖర్, తహశీల్దార్ మారుతిప్రసాద్, ఎంపిడిఓ నరేంద్రకుమార్‌లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించే సభావేదిక, ఫిర్యాదుదారుల కోసం కార్యాలయం బయట ఏర్పాటు చేయబోయే ప్రత్యేక కౌంటర్ల స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బెల్లాలచెరువు చంద్ర, కురుమల జయరాం, హరిరెడ్డి, వెలుగు కార్యాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

## అభివృద్ధికి “బాట”లతో పల్లెల్లో పల్లె పండుగ

### - సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ


సిమెంట్ రోడ్లకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

గోరంట్ల, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా మొదల పెట్టిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని వాన వోలు, వానవోలు తాండా పంచాయ తీలో ఎంపిడిఓ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈనెల 14 నుండి 19 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా శనివారం వానవోలు హెడ్‌క్వార్టర్స్‌లో 4 లక్షలతో 80మీటర్ల సిసి రోడ్డుకు, వానవోలు ఎస్‌సి కాలనీలో 4లక్షలతో 80 మీటర్ల సిసి రోడ్డుకు భూమిపూజ చేశారు. అదేవిధంగా వానవోలు తాండాలో 100మీటర్ల కొత్త సచివాలయం వద్దకు వెళ్లే దారిపై సిసి రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ నరేంద్ర, వానవోలు కూటమి నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది,పంచాయతీకార్యదర్శి, సచివాలయంసిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న దృశ్యం

విడపనకల్లు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని జనార్ధనపల్లి గ్రామంలో శనివారం సర్పంచు రాయంకి జనార్ధన్ ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలు కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. ఇందులో భాగంగా గ్రామంలో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. సిమెంట్ రోడ్ల నిర్మాణం వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను గ్రామప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ విస్తరణాధికారి సత్యబాబు, ఏపిఓ సంజీవకుమార్, సచివాలయం, ఉపాధి హామీ సిబ్బంది, టిడిపి నాయకులు కావేటి చౌదరి, కృష్ణమూర్తి, రాజన్న, నూతన పాటి కోనేటి, ఎర్రస్వామి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలో పూడికతీత పనులు

విడపనకల్లు, అక్టోబర్ 19 ప్రభాతవార్త


డ్రైనేజీలో పూడిక తీస్తున్న దృశ్యం

మండలంలోని కొత్తకోట గ్రామంలో స్థానిక బస్‌స్టాండ్ సమీపంలో కరకముక్కలకు వెళ్లే దారిలోని డ్రైనేజీలో పూడిక పేరుకపోయి మురుగునీరు రోడ్డుపై పారుతుండడంతో విషయాన్ని కాలనీవాసులు సర్పంచు తిమ్మరాజు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సర్పంచు స్పందించి మురుగుకాలువలో పేరుకపోయిన పూడికను జెసిబి సాయంతో తొలగించారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా వుండే కంపచెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మహబూబ్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

### -ట్రాక్టర్‌లో ప్రత్యేక ఊరేగింపు


వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త


ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

మండల కేంద్రమైన అమరాపురంలో శనివారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీచోడమాంబదేవి, శ్రీఆంజనేయస్వామి దేవాలయం నుండి వాల్మీకి చిత్రపటాన్ని రంగురంగుల పూలతో అలంకరించిన ట్రాక్టర్‌లో వాల్మీకి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి భారీ శోభాయాత్ర నిర్వహించారు. అదేవిధంగా జయంతి వేడుకల సందర్భంగా శ్రీఆంజనేయస్వామి ఉత్సవ మూర్తిని కూడా ప్రత్యేక రథం ద్వారా ఊరేగింపు నిర్వహించారు. వాల్మీకి సేవా సంఘం వారికి స్వామివారి చిత్రపటానికి విశేషపూజలు నిర్వహించి జయంతి వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా దీపారాధనతో పాటు మేళతాళాలు, భజన, కోలాటాలు, నృత్యప్రదర్శన, తదితర సాంస్కృతిక కార్యక్రమాల నడుమ పురవీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు బిల్డింగ్ కాంట్రాక్టర్ ఆర్.రాజశేఖర్, రామన్నగారి నాగభూషణ్, రాజుల జ్యువెలర్స్ మంజునాథ్, తలారి మామిడి మంజులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి అమరాపురం వాల్మీకి సేవా సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన వాల్మీకి ప్రముఖులు, సంఘం సభ్యులు మాట్లాడుతూ మహర్షి వాల్మీకిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజం హితం కోసం పాటుపడదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాల్మీకి కార్యదర్శి తమ్మదేపల్లి అనిల్‌కుమార్, నిజలింగప్ప, రవికుమార్, ధనుంజయ్, నాగరాజు, వసంత, నాగరాజు, జయసింహ, కృష్ణమూర్తి, హరీష్, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో బురదమయమైన రోడ్లు



బురదమయమైన రోడ్ల దృశ్యం

అమరాపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని బసవనపల్లి పంచాయతీ ఆరోనపల్లి గ్రామానికి వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా శివరం పంచాయతీ రంగాపురం గ్రామంలో కూడా రోడ్లు అస్తవ్యస్తంగా వుండడంతో పాటు గత వారం రోజులుగా తుఫాన్ ప్రభావంతో వర్షాలు పడుతుండడంతో ప్రజలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మండల వ్యాప్తంగా కూడా అనేక గ్రామాల్లో మట్టిరోడ్ల కారణంగా ప్రజలు వర్షం వస్తే చాలు బురదమయంగా ఏర్పడిన రోడ్ల ద్వారా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల్లో ప్రయాణం మరీ అధ్వాన్నంగా తయారైంది. గత ఐదు రోజుల నుండి కురిసిన వర్షానికి రోడ్డులో మురుగునీరు, వర్షం నీరు చేరి దుర్గంధం వెదజల్లుతోందని విపరీతంగా దోమలు ప్రబలుతున్నాయని ఆరోనపల్లి ఎస్‌సి కాలనీలో మురుగునీరు వెళ్లడానికి కాలువ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు గ్రామ ప్రజలు విన్నవించుకుంటున్నారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ

పెనుకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త:


విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మంత్రి సవితభర్త వెంకటేశ్వర్లు

పెనుకొండ మండల పరిధిలోని దుద్దేబండ గ్రామంలో శనివారం మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు ఇటీవల వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణలో వాల్మీకి ప్రజా ప్రతినిధులతో పాటు ముఖ్య రాజకీయ నాయకులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళలు వాల్మీకి సోదరులు పాల్గొన్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, వైయస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్, మంత్రి భర్త వెంకటేశ్వరరావు, మాజీ వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మెన్ పొగాకు రామచంద్ర, మాజీ ఏడిసిసి జిల్లా ఛైర్మెన్ వీరాంజినేయులు తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. రామాయణ నిజ జీవితం ప్రస్తుత భవిష్యత్తుకు నిదర్శమన్నారు. అనంతరం ముఖ్యఅతిథులుగా హాజరైన వారు వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅథితులకు ఒక్కొక్కరికి కార్యక్రమ నిర్వాహకులు బోయ రామకృష్ణ శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ప్రత్యేకంగా స్థానిక సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోయ నరసింహులు, సునీల్‌కుమార్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు సల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, చిత్ర మల్లికార్జున పాల్గొన్నారు.

04ATP19_04ATP19.qxd 19-10-2024 PM 10:55 Page 1



# వైద్య విద్యార్థి నర్రా చైతన్యకు అశ్రునయనాలతో కడసారి వీడ్కోలు..!

## -నివాళులర్పించిన ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ -పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు



చైతన్య భౌతిక కాయంవద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



నివాళులర్పిస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త

బెంగళూరులో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వైద్య విద్యార్థి నర్రా చైతన్య అంత్య క్రియలు శనివారం ఉరవకొండ పట్టణంలో కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల అశ్రునయనాల మధ్య కొనసాగాయి. ఉదయం పట్టణానికి చేరుకున్న రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్థానిక షిరిడిసాయి నగర్‌లోని మృతుని స్వగృహానికి చేరు కొని నర్రా చైతన్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి మృతుని తల్లిదండ్రులు మేజర్ గ్రామ పంచా యతీ మాజీ సర్పంచ్ నర్రా సుజాత, రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టు ఛైర్మెన్, టీడీపీ సీనియర్ నేత నర్రా కేశన్న, కుటుంబ సభ్యులను పరామర్శించారు. నర్రా చైతన్య రోడ్డు ప్రమాదంలో మరణించడం తనను తీవ్రంగా కలిచివేసిం దని గుండె నిబ్బరం చేసుకోవాలని ఓదార్చారు. కాగా నర్రా చైతన్య భౌతికకాయాన్ని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, డీసీసీ అధ్యక్షులు రాకెట్ల వై.మధుసూదన్‌రెడ్డి, ఉరవ కొండ జెడ్పీటీసీ ఏ.సి. పార్వతమ్మ, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి దంపతులు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నర్రా చైతన్య అంతిమ యాత్రకు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండే కాకుండా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి కూడా నర్రా కేశన్న సన్నిహితులు పెద్దఎత్తున తరలి వచ్చారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# సాగునీటి సాధనకై సిపిఎం బస్సు యాత్ర



తలుపూరులో సిపియం బస్సుయాత్రలో మట్లాడుతున్న సిపియం నాయకులు

ఆత్మకూరు అక్టోబర్ 18 ప్రభాతవార్త

సాగునీటి సాధనకై సిపిఎం పార్టీ బస్సు యాత్ర నిర్వహిస్తూంది. అందులో భాగంగా శనివారం మండల పరిధిలోని వడ్డిపల్లి, తలుపూరు గ్రామాలకు చేరుకుంది, ఈ సందర్భంగా తలుపూరు గ్రామంలో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. బహిరంగ సభలో సిపియం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ తలుపూరు, వడ్డిపల్లి గ్రామాలకు పిల్ల కాలువ ద్వారా సాగునీరు, త్రాగునీరు అందించి రైతులను అదుకోవాలని, మదిగుబ్బ, బి.యా లేరు చెరువులకు నీరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పాలకులకు మద్యం షాపులపై ఉన్నంతా మోజు రైతులు, ప్రజా సమస్యలపై లేదాని రాంభూపాల్ ప్రశ్నించారు. జిల్లాలో బిజెపి నాయకునికి ఐదు మద్యం షాపులు రావడాన్ని ఆ పార్టీ నాయకులు అదృష్టంగా భావించి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల ముందు ప్రజారంజక పాలన అందిస్తామని చెప్పిన కూటమి నాయకులు ప్రస్తుతం చేస్తున్న పనులు సిగ్గుచేటుగా ఉన్నాయని విమర్శించారు. జిల్లాకు చెందిన ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ ఉన్న నేపథ్యంలో జిల్లాకు సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైనా 150 కోట్లు నిధులు మంజూరు చేయించే విధంగా చర్యలు చేప ట్టాలని రాంభూపాల్ డిమాండ్ చేశారు. వజ్రకరూరు మండలం లోని రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా జీడిపల్లి రిజర్వాయర్లుకు నీరు ఆత్మకూరు, కూడేరు హంద్రీ నీవా ద్వారా, పిఏవిఆర్ ద్వారా మండలం లోని గ్రామాలలోని చెరువులకు నీరు నింపి సాగునీరు, తాగు నీరు అందించేందుకు అవస రమైన నిధులు వెంటనే నిధులు విడుదల చేయించాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్య దర్శి శివశంకర్, సిపిఎం నాయ కులు రామయ్య, సోము, బాల రంగయ్య, కృష్ణమూర్తి, చంద్రశే ఖర్‌రెడ్డి, అచ్యుత్‌ప్ర సాద్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# జేడీ కృషి...సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు కొత్త కళ...!

## మరమత్తుల పనులకు నిధులు మంజూరుకు అనుమతి ఇచ్చాన జిల్లా కలెక్టర్ మొదటి విడతగా పది హాస్టల్స్‌కు రూ.కోటి,30లక్షలు మంజూరు - ఆ హాస్టల్స్‌లో పనులు పూర్తి కావడంతో వచ్చిన కొత్త కళ - హర్షం వ్యక్తం చేస్తున్న ఆ హాస్టల్స్ విద్యార్థులు - జేడీ బదిలీ అయినా కూడా ఆయన సేవలను గుర్తు చేసుకుంటున్న వైనం





మరమత్తులు తర్వాత అనంతపురం ఎస్సీ కాలేజ్, ప్రీ మెట్రిక్ హాస్టల్స్

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

పేద విద్యార్థులు చదువుతున్న సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో మరుమత్తులు చేసి కొత్త కళ తీసుకురావడానికి జిల్లా కలెక్టర్ అందించిన సహకారం, జేడీ చేసిన కృషి విశేషం. హాస్టల్స్‌లోని సమస్యలను జేడీ తన కల్లారా చూసి వాటి మరమత్తులు కోసం జిల్లా కలెక్టర్‌ను స్వయంగా ఒప్పించి మొదటి విడతగా రూ.కోటి,30 లక్షలు మంజూరు చేయించారు. ఆ మరమత్తుల పనులు కూడా హాస్టల్స్‌కు కొత్త కళ వచ్చింది. అనంతపురం జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో 51 హాస్టల్స్ ఉన్నాయి. గత జేడీ ఎస్.మదుసూధన్‌రావు అన్ని హాస్టల్స్‌ను క్షుణంగా తనిఖీ, పరిశీలన చేసి అక్కడక్కడ గదులు, మరుగుదొడ్లు, ఇతర చోట్ల శిధిలావస్తులను గుర్తించి, వాటికి మరుమత్తుల పనులు చేయిస్తే పేద విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాగా చదువుకుంటారని భావించి ప్రభుత్వ భవనాల్లో ఉన్న 43 హాస్టల్స్‌కు అవసరమయ్యే మరమత్తుల పనుల కోపం ఆయా వార్డెన్ల నుండి ఏఎస్‌డబ్ల్యూవోలు, ఏఎస్‌డబ్ల్యూవోల ద్వారా జిల్లా కార్యాలయానికి ప్రతిపా దనలు తెప్పించుకొని ఆ ప్రతిపాదనలను అంచనాలు వేయాలని ఏపీఈ డబ్ల్యూఐడీసీ ఈఈకు పంపించారు. ఆ మరుమత్తుల పనులకు దాదాపు రూ.8 కోట్లు కావాలని ఈఈ అంచనాలు వేశారు. ఆ అంచనాలతో జేడీ ఫైల్ తయారు చేసి గత జిల్లా కలెక్టర్ గౌతమికి ఫైల్ పంపించడం జరిగింది. కలెక్టర్ కూడా తమ వద్ద నిధులు లేవని, మీ శాఖ డైరెక్టర్‌కు ఫైల్ పెట్టాలని సూచించారు. దీంతో డైరెక్టర్‌కు కూడా ఫైల్ పంపడంతో అక్కడి నుం చి ఎలాంటి స్పందన లేదు. ఆ తర్వాత జిల్లాకు వచ్చిన ప్రస్తుత జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌కు జేడీ ఫైల్ పంపించడం జరిగింది. ఇందుకు జిల్లా కలెక్టర్ చాలా సానకూలంగా స్పందించారు. స్వయంగా జిల్లా కలెక్టర్, జేసీ, సీఈవో, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు వేర్వేరుగా అన్ని హాస్టల్స్‌ను తనిఖీ చేశారు. ఎక్కువ మరుమత్తులు అవసరం ఉన్న హాస్టల్స్‌కు మాత్రమే ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించగా...అప్పుడు జేడీ ఏఎస్‌డబ్ల్యూవోలు, వార్డెన్లతో మరొక సారి ఎంపిక చేసిన పది హాస్ట ల్స్‌నుండి ప్రతిపాదనలు తెప్పించుకొని జిల్లా కలెక్టర్‌కు పంపించడం జరిగింది. ఇందుకు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మొదటి విడతగా మైన్స్ అండ్ జువాలజీ శాఖ ద్వారా రూ.1,3 4,9 8,350ల నిధులను మంజూరు చేశారు. తర్వాత మిగిలిన హాస్టల్స్‌కు కూడా విడతల వారీగా నిధులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు. అలా మొదటి విడతగా అనంతపురం గర్ల్స్ కాలేజ్ హాస్టల్ నెం:1కు రూ.10,82,400లు, అనంత పురం గర్ల్స్ హాస్టల్ నెం:2కు రూ.11,93, 100లు, రాయదుర్గం బాయ్స్ హాస్టల్‌కు రూ.11,25,450లు, శెట్టూరు బాయ్స్ హాస్టల్‌కు రూ.10, 14,750లు, గుంతకల్లు గర్ల్స్ హాస్టల్ నెం:1కు రూ.59, 400లు, గర్ల్స్ హాస్టల్ నెం:2కు రూ.83,6,400లు, తాడిపత్రి బాయ్స్ హాస్టల్‌కు రూ.17, 83,500లు, శింగనమల హాస్టల్‌కు రూ. 13, 53000లు, రాకెట్ల హాస్టల్‌కు రూ. 10,14. 750లు, కూడేరు హాస్టల్‌కు రూ.12,54, 600లు, కురుగుంట అంబేద్కర్ గురుకులంకు రూ. 22, 50,000లు చొప్పున నిధులు మంజూరు చేశారు. ఈ మరుమత్తుల పను లను ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజ నీర్లతో చేయించేలా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఏపీఈడ బ్ల్యూఐడీసీ ఇంజనీర్లు కూడా తమకు రావా ల్సిన పర్సెంటేజ్‌ను తగ్గించుకొని మరీ త్వరత్వరగా మరు మత్తుల పనులు పూర్తి చేయించడంతో హాస్టల్స్‌కు కొత్త కళ వచ్చింది. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ పది హాస్టల్స్ కు కొత్త కళ వచ్చేలా కృషి చేసిన జిల్లా కలెక్టర్, జేడీలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, వార్డెన్లు కృతజ్ఞతలు తెలియజే శారు. జేడీ మదుసూధ న్‌రావు జిల్లా నుండి రాష్ట్ర కార్యాలయానికి బదిలీ అయి దాదాపు రెండు నెలలకు పైగా అవు తున్నప్పటికీ ఆయన ఆ హాస్టల్స్‌కు అందించిన సేవలను విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు, వార్డెన్లు, సిబ్బంది ప్రతి రోజు గుర్తు చేసుకు ంటుండటం విశేషం. ఇంకా మిగిలిన హాస్టల్స్‌లోని మరమత్తులు కోసం కూడా జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేస్తారని ఆ హాస్టల్స్‌లోని విద్యార్థులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

# వసతి గృహాన్ని తనిఖీ చేసిన గుత్తి సీనియర్ సివిల్ జడ్జీ



వసతి గృహం నందు విద్యార్థుల హాజరుపట్టికను పరిశీలిస్తున్న దృశ్యం

పామిడి అక్టోబర్ 19 ప్రభాతవార్త

హై కోర్టు ఉత్తర్వులను అనుసరించి గుత్తి మండల సేవా సమితి ఛైర్మెన్ ఆరవ అదనపు జిల్లా జడ్జి బి.సాదుబాబు ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి ఎం,కాశీవిశ్వనాథచారి శనివారం పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహం నందు విద్యార్థుల హాజరుపట్టిక, త్రాగునీరు క్యాన్, వసతిగదులు, వంటగది, మరుగు దొడ్లను పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, వారికి మెనూ ప్రకారం భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నారా, అంటూ అక్కడి మౌళిక వసతులపై ఆరా తీశారు. వసతి గృహం అవరణంలో నిర్మాణంలోని వాటర్ ట్యాంక్ గురి ంచి వార్డెన్ ఆదినారాయణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్య మైనా భోజనాన్ని అందించాలని సూచిస్తూ ప్రహరీ గోడ నిర్మాణం, రన్నింగ్ వాటర్, ఇతరత్ర సదుపాయాల కల్పనపై అధికారుల దృష్టికి తీసుకెళ్లా లని తెలియజేస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న స దుపాయాలు అందుతున్నాయా అంటూ విద్యార్థులకు ఎలాంటి ఇ బ్బందులు ఎదురైనా గుత్తి కోర్టు లోని మండల న్యాయ సేవా స మితి ఫిర్యాదు చేస్తే తక్షణమే స హాయక చర్యలు చేపడుతామ ని సీనియర్ సివిల్ జడ్జి ఎం,కాశీ వి శ్వనాథచారి తెలిపారు. ప్యానల్ అడ్వకేట్ వి.సి.గంగాధర్ కుమా ర్,టైపిస్ట్ సాదిక్‌వలి, పారా లీగల్ వాలంటరీ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

## నవంబర్ 11న పురస్కారాల ప్రదానం - ఉమ్మడి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రామ సుబ్బారెడ్డి



అసిస్టెంట్ డైరెక్టర్ జి.రామ సుబ్బారెడ్డి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఉర్దు బాష అభివృద్ధి, సాహిత్య విభిన్న విభాగాలలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి నవంబర్ 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయ స్థాయి పురస్కారం, డా.అబ్దుల్ హఖ్ ప్రాంతీయ స్థాయి పురస్కారం అందజేస్తున్నట్లు మైనార్టీ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రామ సుబ్బారెడ్డి శనివా రం ఒక ప్రకటనలో తెలిపారు.

మైనార్టీ వెల్ఫేర్ దినోత్సవం, జాతీయ విద్యాది నోత్స వం జరుపుకుంటున్న నవంబర్ 11 అత్యుత్తమ సేవలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ పురస్కారం (రూ.1,25,000-ప్రోత్సహకం, సర్టిఫికెట్, మెమెంటో), డాక్టర్ అబ్దుల్ హఖ్ ప్రాంతీయ స్థాయి పురస్కారం (రూ.1,00, 000-ప్రోత్సహకం, సర్టిఫికెట్, మెమెంటో) అందించనున్నామన్నారు. అలాగే రాష్ట్రానికి చెందిన ఉర్దూ సాహితీవేత్తలకు, పండితులకు (స్కాల ర్), కవులు, పాత్రికేయులకు విమర్శ, పరిశోధన, గద్య బోధన, ఉర్దూ సేవలకు ఇలా వివిధ విభాగాలలో సేవలు అందించిన ఆరుగురికి జీవిత కాల సాపల్య పుర స్కారాలు అందించనున్నామన్నారు. అదే విధంగా ఉర్దూ భాషాబివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, ఉర్దూ బాషలో అత్యున్నత శ్రేణిలో రాణించిన విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి పురస్కారం కూడా అందించనున్నామన్నా రు. కావున పురస్కారాల కోసం దరఖాస్తులను ఉ ర్దూ అకాడమీ ద్వారా జారీ చేయబడిన దరఖాస్తు ఫారం పూరించి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు డీఈవో-డీవైఈవో ద్వారా, ఇంటర్, డి గ్రీ కళాశాలలకు చెందిన ఉపా ధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్స్, డీఈవో- ఆర్ఐ వో ద్వారా, విశ్వ విద్యాలయ ఉపాధ్యాయులు, ప్రిన్సి పాల్స్, రిజిస్టర్ ద్వారా ప్ర మాణ ప్రతులను జత పరు స్తూ ఈనెల 25వ తేదీ లోపు, జీవిత సాపల్య పురస్కా రం కోసం రాష్ట్రానికి చెందిన ఉర్దూ సాహిత్య వేత్తలు, పండితులు (స్కాలర్), కవులు, పాత్రికే యు లు, విమర్శ పరిశోధన గద్య బోధన, ఉర్దూ సేవకులు కూడా ప్రతిపా దనల ను విజయవాడలోని భవానీపురంలో హెచ్.బి .కాలనీలో మాలవికా విల్లా డోర్ నెం:76-1-6ఏ, 1,2లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ డా.మహమ్మద్ మస్తాన్ పేరుతో లేదా చిరునామాకు స్వయంగా లేదా పోస్ట్, కొరియర్ ద్వారా పంపించాలని కోరారు. మరిన్ని వివరాలకు మైనార్టీ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ సెల్:9440665889ను సంప్రదించాలని కోరారు.

# పంపనూరు,సిద్దరాంపురం గ్రామాల్లో పల్లె పండుగ వారోత్సవాలు



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న అధికారులు

ఆత్మకూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంపనూ రు, సిద్దరాంపురం గ్రామాల్లో శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులు పల్లె పండుగ వారోత్స వాల కార్యక్రమం నిర్వహిం చా రు. ఈ సందర్భంగా ఆయా గ్రా మాల్లో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు. పంపనూరు గ్రామంలో ఫారం పాండ్‌కు, సిద్దరాంపురం గ్రామం లో గోకులం షెడ్లుకు నిర్మాణం కోసం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మి నరసింహ, ఈఓఆర్డీ కమక్క, ఏఈ పార్థసారధి, ఆర్‌డబ్లూఎస్ ఇంజనీరు శివకుమార్, ఎపిఓ సుజాత, పంచాయితీ కార్యదర్శులు మల్లేష్, శిరీ ష, విఆర్‌ఓలు సుధాకర్‌రెడ్డి, సర్పంచులు ఎర్రిస్వామి, శ్రీదేవి, టిడిపి నాయ కులు శశాంక్‌చౌదరి శ్రీనివాసులు, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలు ఎంతో అవసరం



సర్టిఫికెట్లను చూపుతున్న విద్యార్థులు

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

విద్యార్థులకు వృత్తి నైపుణాలు ఎంతో అవసరమని వెంకటాపు రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రదానోపాధ్యాయురాలు బిల్‌కిష్‌బేగం అన్నా రు. శనివా రం బుక్కరాయసముద్రం మం డల పరిదిలోని వెంకటాపురం జిల్లాపరి షత్ ఉన్నత పాఠశాల నందు ఆర్ట్ టీచర్ శ్రీదేవి ఆధ్వర్యంలో రంగోత్సవ్ 2024 కాంపిటేషన్ పోటీలు నిర్వ హించారు. ఈ సందర్భంగ ప్రదానోపాధ్యా యురాలు మాట్లడుతూ విద్యార్థు లకు చదువుతోపాటు వృత్తి విద్యా నైపుణ్యా లలో అవగాహన పెంచుకో వాలన్నారు. విద్యార్థులు వృత్తి విద్య నైపుణ్యాలు కలిగి ఉంటే జీవితం లో ఎక్కడైనా రాణించవచ్చునన్నారు. రాష్ట్ర ప్రభు త్వం వృత్తి విద్యానై పుణ్యాలు పెంపొందించేందుకు ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు నేచర్ డ్రాయింగ్, కలరింగ్, క్రికేచర్, హ్యా ండ్ రైటింగ్ భాగాలకు 46 మంది విద్యార్థులు హాజరయ్యారు విద్యార్థులు వేసిన బొమ్మలు పలు వురిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కాంపిటీషన్‌లో ఆర్ట్ టీచరు శ్రీదేవి విద్యా ర్థులకు మంచి మెలకువలు నేర్పించి ఎంతోగానో కృషి చేసిందని కొనియా డారు. అనంతరం కనపరిచిన విద్యార్థులకు గోల్డ్‌మె డల్స్ సిల్వర్ కాంస్య పథకాలతో పాటు సర్టిఫికెట్లును అందజేశారు. ప్రతిభ కనపరి చిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు,

# సోమనాథ్‌నగర్ బ్రిడ్జిని నిర్మించండి - సిపిఎం డిమాండ్



వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరం నుండి తపోవనం వెళ్లేన సోమనాథ్‌నగర్ వద్ద వున్న బ్రిడ్జిని నిర్మించాలని శనివారం సిపిఎం పార్టీ ఒకటవ నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్‌తో వారు మాట్లాడుతూ ప్రధాన రహదారిగా వున్న తపోవనం వైపు వెళ్లే సోమనాథ్‌నగర్ బ్రిడ్జి గత 50 సంవత్సరాల క్రితం నిర్మించారని అది పాతబడి కూలిపోవడానికి సిద్ధంగా వుందన్నారు. గత ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పిలిచారని ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ వారు టెండర్లను దక్కించుకుని పని మాత్రం మొదలుపెట్టలేదన్నారు. ఈ దారిలో వాహనాలు ఎక్కువగా తిరుగడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నా యని బ్రిడ్జి నిర్మాణం లేనందున చిన్నపాటి వర్షాలు వస్తే రంగస్వామి నగర్, యువజనకాలనీ, రజకనగర్, గౌరవగార్డెన్, హనుమాన్‌కాలనీ, నాలుగు, ఐదు, 6వ రోడ్లలో వున్న ఇళ్లలోకి వరద నీరు వస్తుందన్నారు. రెండు సంవత్సరాల క్రితం వచ్చిన వరదతో ప్రజలు తీవ్రం గా నష్టపోయారన్నారు. వర్షా లు వస్తే ప్రజలు ప్రాణభయంతో జీవిస్తు న్నారన్నారు. కావునా అధికారులు, ప్రజాప్రతినిధులు బ్రిడ్జి నిర్మా ణం చేపట్టాలని లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళ నలు చేయాల్సి వస్తుందన్నారు. ఇందుకు అధికారులే బాధ్యత వహిం చాల్సి వుంటుందని వారు హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, నగర కార్య దర్శి వర్గ సభ్యులు వెంకటనారాయణ, ప్రకాష్, వలీ, డివైఎఫ్ఐ నాయకులు ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగాల దరఖాస్తులు పరిశీలన



దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలిస్తున్న ఏపీసీ నాగరాజు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

నగర శివారులోని సమగ్రశిక్ష జిల్లా కార్యాలయంలో శనివారం కేజీబీవీ, మోడల్‌స్కూల్స్‌లో ఖా ళీగా ఉన్న నాన్ టీచింగ్ ఉద్యో గాల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ నిర్వహించా రు. అభ్యర్థులు లేకుండా నేరుగా, ఆన్‌లైన్ ద్వారా వచ్చిన 577 దర ఖాస్తులను పలు టీంలు ద్వా రా పరిశీలన చేయించారు. ఈ ప్ర క్రియను ఏపీసీ నాగరాజు, గుత్తి డీవైఈవో శ్రీదే వి, జీసీడీ వో వాణిదేవి పరిశీలించారు. ఈ ప్ర క్రియలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిబంధనల ప్రకారంగానే ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని ఏపీసీ తెలిపారు.

# లారీ డ్రైవర్ మృతి

పెద్దవడుగూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండలం గుత్తి అనంతపురం గ్రామ సమీపంలోని 44వ జాతీయ రహదారిపై అభిషేక్‌కుమార్ అనే లారీ డ్రైవర్ మృతి చెందాడు. గ్రామ సమీపంలోని నిలిచి వున్న కంటైనర్‌లో లారీ డ్రైవర్ మృతి చెంది కనిపించాడు. దీంతో పెద్దవడుగూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. లారీ డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందాడా లేక ఇతర కారణాలతో మృతి చెందాడా అన్నది పోలీసుల దర్యాప్తులో తేలనుంది.

# ఆలమూరు పల్లె పండుగ వారోత్సవంకు ఎమ్మెల్యే పరిటాల సునీత

మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్.

అనంతపురం రూరల్,అక్టోబర్19ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఆలమూరు గ్రామంలో ఆదివారం నిర్వహించే పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత మధ్యాహ్నం 3 గంటకు విచ్చేసి వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరుగుతుందని రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉర్దూ ఉపాధ్యాయ నియామకానికి రూ.10 కోట్ల నిధులు

## - రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కెఎం షకీల్‌షఫీ



మాట్లాడుతున్న కెఎం షకీల్‌షఫీ

అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ ఉపాధ్యాయుల నియమానికి 10 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, మహమ్మద్‌షారీఫ్ ఫరూక్ లకు కెఎం షకీల్‌షఫీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం అనంతపురం పట్టణంలోని నూరని మస్జీద్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అల్‌హాజ్ కెఎం షకీల్‌షఫీ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం గతంలో కూడా ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలను ఆందించిందని అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని రోజులకే అనేక పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అదేవిధంగా ముస్లింల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని ఒక్కో మదరసాకు విద్యావాలంటీర్లు, రాష్ట్ర వ్యాప్తంగా 185 మదరసాల్లో ముగ్గురు చొప్పున 555 మంది విద్యావాలంటీర్ల నియామకానికి ప్రతిపాదన సిద్ధం చేసినందుకు గాను, ఉర్దూ మాద్యమా పాఠశాల అందుబాటులో భాష టీచర్ల ఇలా అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ముస్లింలకు పెద్దపీట వేశారని తెలిపారు. అలాగే అనంతపురంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వ రప్రసాద్ అభివృద్ధి పథంలో వెళుతున్నారన్నారు. ముస్లిం మతపెద్దలు, అందరి తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# దండువారిపల్లి పసులూరు గ్రామాల్లో పల్లెపండుగ



సీసీ రోడ్లకు భూమిపూజలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు,నాయకులు

బుక్కరాయసముద్రం, అక్టోబర్ 19 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దండువారిపల్లి, పసు లూరు గ్రామాల్లో శనివారం పల్లె పండుగ వారోత్స వాలు నిర్వహి ంచారు. ఈ వారోత్స వాల్లో భాగ ంగా ఉపాధిహామి పథకం నిధు లతో పంచాయితీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వ ర్యంలో చేపట్టి న భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగ ఎంపీపీ దాసరి సునీత, శింగనమల నియోజకవర్గం ప్రత్యేక అధికారి ఆర్డివో వసంత కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబందిత దండువారి పల్లి గ్రామ సర్పంచు రేణుక, ఎంపీటీసీ గాయిత్రి, పసులూరు సర్పంచు కల్పనా, ఎంపీ డివో సాల్మన్, ఈవో ఆర్డి సదాశి వా, పిఆర్జెఇ మద్దిలేటి, ఏపివో పోలేర య్య, పంచాయితీ సెక్రటరీ ఆదిలక్ష్మి, గంగా ధరు, టిడిపి నాయకులు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల హనుమంతురెడ్డి, పొడరాళ్ళ రవీంద్ర, జొన్న రామయ్య, బుల్లే నారాయణ స్వామి, మాజి మండల కన్వీనరు ఆదినా రాయణ, రామక్రిష్న, రవికుమార్, రంగయ్య, రామాంజినేయులు, వడియం పేట సర్పంచు నాగార్జున, తదితిరులు పాల్గొన్నారు.